నమస్తే తెలంగాణ
యాదాద్రి భువనగిరి
I | హైదరాబాద్, ఆదివారం 19 మే 2024 | YADADRI BHUVANAGIRI

20 నుంచి నృసింహస్వామి జయంత్యుత్సవాలు

యాదగిరిగుట్ట, మే 18 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి ప్రధానాలయం తోపాటు అనుబంధంగా ఉన్న పాతగుట్ట, దుబ్బగుంటపల్లి ఆలయాల్లో ఈ నెల 20 నుంచి 22వరకు స్వామివారి జయంత్యుత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. ఆలయంలో జరిగే ఆర్జిత పూజలు నిత్య, శాశ్వత తిరుకల్యాణోత్సవం, బ్రహ్మోత్సవాలను ఉత్సవాల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో సోమవారం ఉదయం 8:30 గంటలకు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం స్వస్తీవాచనం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రుత్విక్‌వరణం, లక్ష కుంకుమార్చన చేపట్టి తిరు వేంకటపతి అలంకార సేవ నిర్వహిస్తారు. సాయంత్రం 6గంటలకు మృత్సంగ్రహణం, అంకురార్పణ, హవనం నిర్వహించి గరుడ వాహనం, పరవాసుదేవ అలంకార సేవ చేపట్టనున్నారు. మంగళవారం ఉదయం 8:30కు నిత్య మూలమంత్ర హవనం, లక్ష పుష్పార్చన, కాళీయ మర్ధన అలంకార సేవ, సాయంత్రం 6గంటలకు నృసింహ మూలమంత్ర హవనం, హనుమంత వాహనంపై రామావతారంలో అలంకార సేవ నిర్వహిస్తారు. ఈ నెల 22న ఉదయం 7గంటలకు నృసింహ మూలమంత్ర హవనం, 9నుంచి 9:30 గంటల వరకు మహాపూర్ణాహుతి, అనంతరం సహస్ర కలశాభిషేకం, సాయంత్రం 7గంటలకు నృసింహ జయంతి, నృసింహ ఆవిర్భావం, మహానివేదన, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించి ఉత్సవాలను పూర్తి చేయనున్నారు. పాతగుట్ట ఆలయంలోనూ పూజలు నిర్వహించనున్నారు. జనగాం జిల్లా దబ్బగుంటపల్లిలోని యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 22న ఉదయం 9గంటలకు స్వస్తీవాచనం, విష్వక్సేన పూజ, అభిషేకం, 11గంటలకు స్వామివారి కల్యాణం, మహానివేదన చేపట్టనున్నారు.

'108'లో ఉద్యోగావకాశాలు

భువనగిరి కలెక్టరేట్, మే 18 : యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 108 అంబులెన్సులో అత్యవసర సేవలు అందించడానికి ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) పోస్టులకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా మేనేజర్ శివరాం, ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంటీ ఉద్యోగానికి సైన్స్ గ్రూపులో డిగ్రీ (డిప్లొమా ఇన్ ఈఎంటీ), బీఎస్సీ (బైపీసీ), ఎస్ఎస్సీ పూర్తి చేసి ఏఎన్ఎం, జీఎన్ఎం చేసినవారు, ఎస్ఎస్సీ పూర్తి చేసి ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ, ల్యాబ్ టెక్నీషన్ చేసి ఉండి 30 సంవత్సరాల్లోపు వారు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి 45 రోజులు ట్రైనింగ్ ఉంటుందని తెలిపారు. 108 అంబులెన్స్‌లో డ్రైవర్‌గా పని చేయడానికి ఎస్ఎస్సీ పాసై ఉండి డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జ్ నెంబర్ వచ్చి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు భువనగిరి జిల్లా ఆసుపత్రిలోని 108 కార్యాలయంలో ఈ నెల 20న ఉదయం 10 గంటలకు సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9154865040, 9985457070 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీల గల్లా ఖాళీ

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లె ప్రగతికి నిధులు కట్

- కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం ఫండ్స్ కూడా ఇవ్వని సర్కార్
- వేతనాలు, ట్రాక్టర్ల ఈఎంఐలు, ఇతర ఖర్చులు భరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు
- కేసీఆర్ సర్కార్‌లో ప్రతి నెలా నిధులు విడుదల

భువనగిరి కలెక్టరేట్, మే 18 : రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఐదు నెలలుగా నిధుల విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల గల్లా ఖాళీ అయ్యింది. గత ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో ప్రతి నెలా ఇచ్చే నిధులకు కొత్త సర్కార్ కోత పెట్టడంతో పంచాయతీల పాలన కష్టతరంగా మారింది. పైగా పాలకవర్గాల కాలం తీరిపోవడంతో అత్యవసర ఖర్చులను పంచాయతీ కార్యదర్శుల జేబు నుంచి ఖర్చు చేయాల్సి వస్తున్నది. 2019 సెప్టెంబర్ నుంచి 2023 నవంబర్ వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి నెలా జిల్లా వ్యాప్తంగా ఉన్న 421 గ్రామ పంచాయతీలకు దాదాపు రూ.10 కోట్ల వరకు నిధులు ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎస్సీ కాంపోనెంట్ నిధులు మినహాయిస్తే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం ఫండ్స్‌తోపాటు స్టేట్ ఫైనాన్స్ కింద రాష్ట్రం ఇచ్చే నిధులు సైతం నిలుపుదల చేసింది. దీంతో పంచాయతీల పాలన కష్టతరంగా మారింది. ఈ ఫిబ్రవరి 2వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగియడంతో కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ల ఈఎంఐలు, మంచినీటికి బోర్ల ఫ్లెషింగ్‌తోపాటు ఇతర ఖర్చులు కార్యదర్శులే పెట్టాల్సి వస్తుంది.

విడుదల కాని ప్రగతి నిధులు..

పల్లె సీమలను పట్టుగొమ్మలుగా మార్చాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం 2019 సెప్టెంబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి మనిషికి రూ.187 చొప్పున 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు స్టేట్ ఫైనాన్స్ కమిషన్, ఎస్సీ కాంపోనెంట్ కింద నిధులు ఇచ్చింది. జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు ఉండగా.. ఈ పథకాల కింద ప్రతి నెలా సుమారు రూ.10 కోట్లు విడుదల చేసింది. 2019 సెప్టెంబర్ నుంచి 2023 నవంబర్ వరకు 51 నెలల పాటు రూ.500 కోట్లకు పైగా గత ప్రభుత్వం ఆయా పంచాయతీల ఖాతాల్లో జమ చేసింది. ఆ డబ్బును ట్రాక్టర్ల ఈఎంఐలు, పంచాయతీ కార్మికుల వేతనాలు, నీటి సమస్య పరిష్కారం, ఇతర ఖర్చుల కోసం వినియోగించుకున్నట్లు సర్పంచులు అంటున్నారు.

నిధులకు కోత పెట్టిన రేవంత్ సర్కారు

15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు స్టేట్ ఫైనాన్స్ కమిషన్, ఎస్సీ కాంపోనెంట్ కింద పల్లె ప్రగతిలో భాగంగా ప్రభుత్వం జిల్లాకు ప్రతి నెలా దాదాపు రూ.10 కోట్లు ఇవ్వాల్సి ఉండగా.. రేవంత్ సర్కార్ ఆ నిధులకు కోత పెట్టింది. డిసెంబర్ 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్ అదే నెల నుంచి పల్లె ప్రగతి నిధులు నిలిపివేసింది. అన్నింటికీ కోత పెట్టి ఎస్సీ కాంపోనెంట్ నిధులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొన్నది.

పన్నులపై మాత్రం సీరియస్‌గా దృష్టి...

గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం.. పన్నుల వసూలుపై మాత్రం సీరియస్‌గా దృష్టి పెట్టింది. నిబంధనలు కఠినతరం చేసి గ్రామాల కార్యదర్శులకు నోటీసులు ఇచ్చి పన్ను వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పన్ను వసూలు కాని గ్రామాల్లో పాలన భారం కార్యదర్శులపై పడింది. కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ల ఈఎంఐలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ తాగునీటి అవసరాలు, ఇతర అత్యవసర ఖర్చుల కోసం కార్యదర్శులు తమ జేబు నుంచి పెట్టాల్సి వస్తుంది. ఆ డబ్బులు వస్తాయా.. రావా? అనే మీమాంసలో కార్యదర్శులు పడ్డారు.

చేసిన పనులకు బిల్లులు రాలేదు

గ్రామ అభివృద్ధి కోసం సొంత నిధులు ఖర్చు చేశాను. అప్పులు తెచ్చి గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేశాను. ఫిబ్రవరి 1న మా పదవీ కాలం ముగిసింది. చేసిన పనులకు బిల్లులు ఇవ్వాలని అధికారులను ఎన్నిసార్లు అడిగినా నిధులు విడుదల కాలేదంటున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు ఒక్క పైసా విడుదల చేయలేదు. కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధిలో పరుగులు తీశాయి.

- రాంపల్లి నగేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్, గంగసానిపల్లి, భువనగిరి మండలం

పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయకుండా నిర్వీర్యం చేస్తున్నది. వాటర్ ట్యాంకర్లకు, ట్రాక్టర్లలో డీజిల్ పోసేందుకు కూడా డబ్బులేక హరితహారం మొక్కలకు నీళ్లు పట్టకపోవడంతో ఎండిపోతున్నాయి. ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరణ చేపట్టకపోవడంతో గ్రామాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అధిక నిధులు మంజూరు చేస్తే.. నేడు కాంగ్రెస్ సర్కారు నిధులు లేవంటూ చేతులు ఎత్తేస్తున్నది. గ్రామాల అభివృద్ధి కోసం మాజీ సర్పంచులు ఖర్చు పెట్టిన నిధులను వెంటనే మంజూరు చేయాలి. లేకుంటే ఉద్యమం చేపడుతాం.

- లగ్గాని రమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్, పారుపల్లి, ఆత్మకూరు(ఎం) మండలం

అప్పులు తెచ్చి అభివృద్ధి చేశా.. ఇంకా డబ్బులు రాలే

గ్రామ అభివృద్ధి కోసం రూ.9లక్షలు అప్పు తెచ్చి ఖర్చు పెట్టా. ఇంతవరకు డబ్బులు రాలే. అప్పుల భారంతో ఇబ్బందుల పాలయ్యాం. గ్రామ పంచాయతీలో నిధులు లేవు. కనీసం వీధి లైట్లు, బోరు మరమ్మతులు, ట్రాక్టర్‌కు డీజిల్‌కు పైసల్లేవు. గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు రావట్లేదు. మా గ్రామానికి ఆదాయ వనరులు లేవు.

- కంటే రాములు, మాజీ సర్పంచ్, భీమనపల్లి, భూదాన్ పోచంపల్లి మండలం

గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది

గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయకపోవడంతోపాటు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. గ్రామాల్లో చెత్తాచెదారం ఎక్కడికక్కడే పేరుకుపోవడంతో దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన నిధులు గ్రామ పంచాయతీ కరెంట్ బిల్లులు చెల్లించడానికే సరిపోతుంది. ట్రాక్టర్లకు డీజిల్ పోయడానికి కూడా నిధులు లేని పరిస్థితి. గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబ పోషణ భారంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధిలో పరుగులు పెడితే.. కాంగ్రెస్ పాలనలో అధ్వాన్న స్థితికి వెళ్తున్నాయి.

- సుర్వి యాదయ్యగౌడ్, మాజీ సర్పంచ్, అల్లందేవి చెర్వు, సంస్థాన్ నారాయణపురం మండలం

జూన్ 12 నాటికి యూనిఫామ్ సిద్ధం చేయాలి

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే



మల్లాపురంలో మహాలక్ష్మి కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ హనుమంత్ కె.జెండగే

మోటకొండూర్, మే 18 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్‌ను జూన్ 12 నాటికి సిద్ధం చేయాలని కలెక్టర్ హనుమంత్ కె.జెండగే అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ మండల పరిషత్, జిల్లా పరిషత్ హైస్కూళ్లలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన తాగునీరు ఏర్పాట్లు, టాయ్‌లెట్లు, విద్యుద్దీకరణ, తరగతుల మరమ్మతు పనులను శనివారం ఆయన పరిశీలించారు. మల్లాపురంలో విద్యార్థులకు డ్రెస్సులు కుడుతున్న స్వయం సహాయక మహిళా సంఘం ద్వారా నడుపబడుతున్న మహాలక్ష్మి కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో 673 ప్రభుత్వ, ఎయిడెడ్, కస్తూర్బా, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన 51,848 మంది విద్యార్థులకు యూనిఫామ్ స్టిచ్చింగ్ కోసం అన్ని మండల కేంద్రాలకు క్లాత్ పంపించామన్నారు. 541 స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా డ్రెస్సులు కుట్టించి జూన్ 12న విద్యార్థులకు అందించేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ ఎంఏ కృష్ణన్, డీఈఓ కె.నారాయణరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల అధ్యక్షులు వైష్ణవి, సంధ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా సమాఖ్య సభ్యులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయం

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, మే 18 : వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలువబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం విలేకరులతో ఆమె మాట్లాడారు. ఆలేరు పట్టణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పట్టభద్రుల ఓటర్లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5వేలకు పైగా పట్టభద్రులు రానున్న ఈ సమావేశానికి మాజీ మంత్రులు కేటీఆర్, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగులను మోసం చేస్తున్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లను పట్టుకుని తానే ఉద్యోగాలు ఇచ్చిన్నట్లు డబ్బా రేవంత్ కొడుతున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులకు అండగా నిలిచారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని సీఎం రేవంత్‌రెడ్డి ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదు నెలలైనా ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు వేయలేదన్నారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 10,713 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, ప్రతిఒక్కరూ బీఆర్ఎస్ అభ్యర్థికి అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, నాయకులు మారెడ్డి కొండల్‌రెడ్డి, పాపట్ల నరహరి, నర్సింహారెడ్డి, శ్రీధర్‌గౌడ్, వాసు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, మే 18 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పార్టీ పట్టణ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు తమ వార్డుల్లోని పట్టభద్రులను కలిసి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించాలన్నారు. ఈ నెల 21న పట్టణంలోని రామచంద్రగూడెం ఎస్‌వీ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి హాజరవుతారని, పట్టభద్రులంతా హాజరు కావాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పెండ్యాల పద్మ, కరీం, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- రాష్ట్ర వైద్యా విధాన పరిషత్ సంచాలకుడు అజయ్‌కుమార్

చౌటుప్పల్, మే 18 : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ సంచాలకుడు డాక్టర్ అజయ్‌కుమార్ సూచించారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యశాలల అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రులకు వచ్చే రోగుల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో వైద్యులు అలివేలు, రాజగోపాల్, వీరన్న, కొండల్, గోపాల్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులతో సమావేశమైన రాష్ట్ర వైద్యా విధాన పరిషత్ సంచాలకుడు డాక్టర్ అజయ్‌కుమార్

PRAGATHI IIT-NEET ACADEMY
ఇంటర్‌లో అత్యధిక మార్కులతో పాటు IIT-JEE (Main / Advance) & NEET లలో సీట్లు సాధించడమే మీ లక్ష్యం అయితే అందుకు సరైన ఎంపిక 'ప్రగతి జూనియర్ కళాశాల'
TG-EAPCET - 2024 ఫలితాలలో "ప్రగతి" విద్యార్థుల సంచలనం
747 RAJAVARAPU SRI NANDANA
867 MAJJIGA MANOJ
SUNKARI RUPANJALI 1545
REDDYSHETTY CHANDANADURGA 1552
THURUPATI RENU MANEESH 2189
NILAM ANURADHA 2329
MUKSHITH 2568
NOMULA HARI CHAKRAVARTHY 2660
4978 AMGOTHU SANTHOSH
4979 KOKKU JASWANTH KUMAR
5092 J. NIKHILA
5510 BATHULA RAMYASRI
5651 KOPPOLU INDHU
6093 JINKALA YESHVANTH
6157 GANGANABOINA DEEKSHITH
6499 DASOJU SAI PRASAD
6697 AMIREDDY VAMSHIVARDHAN REDDY
6885 AITHAGONI VAISHNAVI
7107 DHANAVATH RAMUDU
7693 KANDI SANJANA
7719 P. TEJITH REDDY
7952 YASHWANTH SAI HARIHARA RAMASAHAYAM
8347 K. NAVYATHA
8351 MALOTHU ASHRITHA
8463 PAILI SRAVAN
9248 PASUNURU SAI VIVEK
9330 DHANAVATH HANUMANTHU
9419 DEVULAPALLY REVATHI
9784 BASIREDDY YASHWANTH REDDY
10407 GANDHE ARYA NANDAN
IIT-JEE (Mains & Advance) కొరకు Special Batch SPARK కలదు
Medicine Target విద్యార్థుల కొరకు Special Batch MEDICON కలదు
ప్రగతి బాలుర బాలికల జూనియర్ కళాశాల
Hyd. Road, NALGONDA -508 001 (T.G.)
Cell: 9440439775, 9440439774, 9848090900, 9885585418

EAMCET-2024 లో "గౌతమి" విద్యార్థుల జయకేతనం
397 AKHIL VARMA H.T. No. 2413F01056
1450 K. AKSHITHA H.No. 2411F01172
1671 D. MOUNIKA H.No. 2413F01093
1745 MOHAMMAD UZAIR H.No. 2412D01477
2736 YASMEEN H.No. 2411D02182
3020 FAIZA AFSHEEN H.No. 2411D01869
3030 ABHIMALLA PUJITHA H.No. 2413G01043
3159 T. GREESHMA H.No. 2412F01150
3847 AFIYA SADAF H.No. 2411F01148
5446 L. HARIKA H.No. 2411D02922
5489 CH. RAJITHA H.No. 2412G04011
5697 V. ANIKETH H.No. 2421D19148
5921 K. BHAVANI H.No. 2422G01102
6611 SAINITHIKA H.No. 2413G4067
7616 G. NUTHAN REDDY H.No. 2422D11215
7682 G. POOJITHA H.No. 2421F01117
7799 S. MOHANA DEEPA H.No. 2412G03052
7856 B. SRIVALLY H.No. 2412D11427
8171 HUDA ZAREEN DESMUKH H.No. 2412D01341
8834 AMATUR RAHMAN MARYAM H.No. 2412G01117
8664 K. ANUSHA H.No. 2413D04108
8870 V. GAYATHRI H.No. 2411A02396
10157 SARASWATHI H.No. 2423D10037
10501 LAXMI SUDHA
11148 T. SOWMYA
ADMISSIONS are in progress
11390 P. REETHIKA H.No. 2424G03087
12180 G. PAVAN KUMAR H.No. 2423D2311
12372 LAXMI PRASANNA H.No. 2411D11247
12377 M. BHAVANA NETHA H.No. 2424D22264
12578 P. VARSHINI H.No. 2424D21066
Contact : 9010203867/64/69/58/59
COURSES OFFERED : IIT-JEE Batch for MAIN & ADVANCE
Spark Batches for JEE Main & NEET
EAMCET Batch for Regular (MPC + BiPC)
NANO myclassroom Powered by
JEE ADVANCE & NEET with A/C Campus
గౌతమి బాలుర బాలికల జూనియర్ కళాశాల
Hyd. Road, Nalgonda - 508 001 (T.S.)
Cell : 901020 3852 (B), 901020 3867 (G)